500పైగా రుణమాఫీ కాని దరఖాస్తులు

మాట్లాడుతున్న మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్

మఠంపల్లి, ఆగస్టు 20 : స్థానిక రైతు వేదికలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రుణమాఫీ కాని రైతుల నుంచి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలోని మఠంపల్లి, పెదవీడు, వర్దాపురం మూడు క్లస్టర్లలో నేటి వరకు 500లకుపైగా దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. రుణమాఫీ విషయం తెలుసుకునేందుకు రైతువేదికకు రైతులు వస్తున్నారని, అధికారులందరూ అందుబాటులో ఉండి దరఖాస్తులు స్వీకరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు భవన్, సునిత, శ్యామ్ తదితరులున్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

ఆర్థిక సాయం అందిస్తున్న స్నేహితులు

నూతనకల్, ఆగస్టు 20 : మండలకేంద్రానికి చెందిన బోయిళ్ల చంద్రశేఖర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గ్రామానికి చెందిన చంద్రశేఖర్ స్నేహితులు, స్నేహితుల గ్రూప్ సభ్యులు మంగళవారం ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. రూ.37వేల సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుడు బూడిద శ్రీనువాస్, చురకంటి చంద్రారెడ్డి, అనంతుల వెంకన్న, ఇమ్మారెడ్డి లింగారెడ్డి, బద్దం ఉదయ్‌కిరణ్‌రెడ్డి, మద్దెల సురేందర్, రాజవరపు రాజశేఖర్, బూడిద సైదులు ఉన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ

విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

నేరేడుచర్ల, ఆగస్టు 20 : నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని జగనాతండా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం నోట్‌పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రామస్వామి మాట్లాడుతూ సమాజ సేవలో అంతర్జాతీయ స్థాయిలో తమ సంస్థ గుర్తింపు తెచ్చుకుందన్నారు. క్లబ్ ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం జమీల, పంచాయతీ కార్యదర్శి అరుణశ్రీ, అంగన్వాడీ టీచర్ శాంతి పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ సైదిరెడ్డి

చింతలపాలెం, ఆగస్టు 20 : సోషల్ మీడియా ఎంత వేగంగా విస్తరిస్తున్నదో, అంతే వేగంగా సైబర్ నేరాల ఉచ్చులో యువత పడిపోతున్నారని ఎస్ఐ సైదిరెడ్డి అన్నా రు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం మండల పరిధిలోని దొం డపాడు డీఏవీ శ్రీవిష్ణు విద్యానికేతన్ హైస్కూల్‌లో విద్యార్థులకు సైబర్ నేరాలు, గంజాయి, మత్తు మందుపై పోలీసు కళా బృందంతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సోషల్ మీడియాలో వచ్చే అనవసర లింకులను ఓపెన్ చేయొద్దన్నారు. సైబర్ మోసాలకు గురైనపుడు 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ సంగీత, జువారి పరిశ్రమ అధికారులు, యాజమాన్యం, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్, ఉపాధ్యాయులు, కళాబృందం ఇన్‌చార్జి యల్లయ్య, గోపయ్య, కృష్ణాచారి, పాల్గొన్నారు.

PUBLIC NOTICE

ఇందుమూలముగా నా క్లయింటు M/s Shriram Finance Limited, Thirumalagiri బ్రాంచి వారు ఇచ్చిన బోగోట్టా ప్రకారము యామన్మందికీ తెలుపునది. ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్తిని రిజిష్టరు తనఖా చేయించుకొని **శ్రీ/శ్రీమతి రావుల సంధ్య, భర్త: సతీష్ గారికి** ఋణము యిచ్చుటకు నిర్ణయించుకొన్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లయిములు, తనఖా లు, అగ్రిమెంటు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న ఎడల నేటి నుండి (7) ఐదు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు భాధ్యులు కారు.

SCHEDULE OF THE PROPERTY

జిల్లా రిజిష్ట్రార్ నల్లగొండ, సబ్-రిజిష్ట్రార్ సూర్యాపేట వారి జూరిస్ డిక్షనులోనూ, జిల్లా పరిషత్ సూర్యాపేట, మండల పరిషత్ జాజిరెడ్డిగూడెం, గ్రామపంచాయతీ బోర్డు బొల్లంపల్లి, బొల్లంపల్లి గ్రామ శివారులో గల ఇల్లు ఇ.నెం. 3-73 గల దాని విస్తీర్ణం : 278.00 చ.గ.లు సరియగు 232.44 చ.మీ.లలో కట్టబడి విస్తీర్ణం 200.00 చ.అ.లు ఆర్.సి.సి.తో నిర్మించబడినట్టి ఇల్లు ఇంటీరియల్ రెసిడెన్షియల్ ఏరియాలో ఉండి ఈ దిగువ హద్దులు కలిగియున్నది. హద్దులు: ఉత్తరం: 15 అడుగుల బాట, దక్షిణం: గద్దగూటి శ్రీహరి గారి ఇల్లు, తూర్పు: గద్దగూటి శ్రీహరి గారి ఇల్లు, పడమర: 15 అడుగుల రోడ్డు.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HANAMKONDA, Warangal. Cell: 9849365117

PUBLIC NOTICE

ఇందుమూలముగా నా క్లయింటు M/s Shriram Finance Limited, Thirumalagiri బ్రాంచి వారు ఇచ్చిన బోగోట్టా ప్రకారము యామన్మందికీ తెలుపునది. ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్తిని రిజిష్టరు తనఖా చేయించుకొని **శ్రీ/శ్రీమతి వేముల చంద్రిక, భర్త: ఉపేందర్ గారికి** ఋణము యిచ్చుటకు నిర్ణయించుకొన్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లయిములు, తనఖా లు, అగ్రిమెంటు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న ఎడల నేటి నుండి (7) ఐదు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు భాధ్యులు కారు.

SCHEDULE OF THE PROPERTY

జిల్లా రిజిష్ట్రార్ నల్లగొండ, సబ్-రిజిష్ట్రార్ సూర్యాపేట వారి జూరిస్ డిక్షనులోనూ, జిల్లా పరిషత్ సూర్యాపేట, మండల పరిషత్ జాజిరెడ్డిగూడెం, గ్రామపంచాయతీ బోర్డు కాసర్లపహాడ్, కాసర్లపహాడ్ గ్రామ శివారులో గల ఇల్లు ఇ.నెం. 4-68 గా నమోదైయున్నట్టి బంటి విస్తీర్ణం : 206.00 చ.గ.లు సరియగు 172.24 చ.మీ.లలో కట్టబడి విస్తీర్ణం 288.00 చ.అ.లు ఆర్.సి.సి.తో నిర్మించబడినట్టి ఇల్లు ఇంటీరియల్ రెసిడెన్షియల్ ఏరియాలో ఉండి ఈ దిగువ హద్దులు కలిగియున్నది. హద్దులు: ఉత్తరం: బాషిపాక శ్రీరాములు గారి ఇల్లు, దక్షిణం: బందెల ముత్తయ్య గారి ఇల్లు, తూర్పు: 12 అడుగుల రోడ్డు, పడమర: చేమల నాగయ్య గారి ఇల్లు.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HANAMKONDA, Warangal. Cell: 9849365117

B.Ed ఒరిజినల్ సర్టిఫికెట్ పోయినది

పానుగోతు రవి, S/o. భద్రు, గ్రా॥ హేమ్లాతండ, మం॥ మేళ్ళచెర్వు, నాకుసంబందించిన ఒరిజినల్ B.Ed. సర్టిఫికెట్ కోదాడ నుండి మేళ్ళచెర్వుకు బైకుపై నుండి వెళుతుండగా పోయినది. దొరికినవారు సంప్ర॥ 9848641524.

WANTED

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325792-All

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

నల్లగొండ: 9182777626	నల్లగొండ: 9182777635	దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059	సూర్యాపేట: 9182777630	భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059	కోదాడ: 9182777196	తొలుపులే: 9182777638

సమష్టి కృషితోనే డ్రగ్స్ నియంత్రణ

● కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్

సూర్యాపేట, ఆగస్టు 20 : డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రజలతోపాటు అన్ని శాఖలు కలిసి పని చేయాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నషాముక్తి భారత్ అభియాన్ జిల్లా స్థాయి కమిటీ సభ్యులతో మంగళవారం నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో డ్రగ్స్ నిర్మూలన కోసం లైన్ డిపార్ట్‌మెంట్‌లు కలిసి పనిచేయాలన్నారు. ప్రతి స్కూల్, కళాశాలలో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లా నుంచి గ్రామ స్థాయి వరకు వలంటీర్స్ ద్వారా అవగాహన కార్యక్రమాలు చేయాలన్నారు. విద్యార్థులకు డ్రగ్స్ వ్యతిరేక తపై వ్యాసరచన, డిబేట్ పోటీలు నిర్వహించాలని తెలిపారు.

ధరణి సమస్యలు వెంటనే పరిష్కరించాలి

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కలెక్టర్లతో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి దరఖాస్తులు తిరస్కరిస్తే సరైన కారణాలు దరఖాస్తుదారుడికి తెలియచేయాలన్నారు. పది రోజుల్లో ధరణి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. వచ్చే ఐదు రోజులు వర్షాలు వచ్చే అవకాశం ఉందని, ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాల నేపథ్యంలో కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ 6281492368 నంబర్‌తో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెల 23న నూతన రెవెన్యూ చట్టం ముసాయిదాపై వివిధ రంగాల మేధావులతో వర్క్ షాప్ ఏర్పాటు చేసి చర్చించాలన్నారు.

యువత ఓటరు నమోదు చేసుకోవాలి

జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేయాలని కలెక్టర్ అన్నారు. కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ బీఎస్ లతతో కలిసి ఆర్డీఓలు, తాసీల్దార్లు స్పెషల్ సమ్మరి రివిజన్(ఎస్ఎస్ఆర్) పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులు పోలింగ్ కేంద్రాల వారీగా ఇంటింటికీ తిరిగి ఓటరు ధ్రువీకరణ చేపట్టాలన్నారు. మరణించిన ఓటర్ల వివరాలను శాశ్వతంగా, వలస వెళ్లిన ఓటర్ల వివరాలను ఓటరు జాబితా నుంచి ఫాం 7 ద్వారా తొలగించాలని తెలిపారు. 1500 మంది ఓటర్లుకు మించి ఉన్న పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ చేయాలన్నారు. మండలాల వారీగా బీఎల్ఓల శిక్షణ తరగతులు నిర్వహించాలని సంబంధిత ఈఆర్ఓలకు సూచించారు. ఈ సమావేశాల్లో అదనపు కలెక్టర్ బీఎస్ లత, అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, డీఎస్పీ రవి, కోదాడ, హుజూర్‌నగర్ ఆర్డీఓలు సూర్యనారాయణ, శ్రీనివాస్, డీఈఓ అశోక్, ఇరిగేషన్ ఈఈ సత్యనారాయణ, సీపీఓ కిషన్, ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస్, పీఆర్ఈఈ మాధవి, ఎన్నికల పర్యవేక్షకుడు శ్రీనివాస్‌రాజు, సూపరింటెండెంట్ పద్మారావు, రమేశ్‌కుమార్, డీడబ్ల్యూఓ నర్సింహారావు, సురేందర్, బాలూనాయక్ పాల్గొన్నారు.

రిటైర్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

● టాప్రా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి

సమావేశంలో మాట్లాడుతున్న టాప్రా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి

కోదాడటౌన్, ఆగస్టు 20 : రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల ప్రభుత్వం జాప్యం చేయకుండా పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి అన్నారు. కోదాడ పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో టాప్రా, టీఎస్ యూటీఎఫ్ కోదాడ డివిజన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన దివంగత గడ్డం వెంకట్‌రెడ్డి సంతాప సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు ప్రభుత్వం వెంటనే ప్రతి ఫలాలు చెల్లించాలని కోరారు. గత మార్చి నెల నుంచి ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు నేటి వరకు బెనిఫిట్స్ అందలేని ఆవేదన వ్యక్తం చేశారు. డీఏ బకాయిలు, క్వాంటం పెన్షన్, హెల్త్ కార్డుల సమస్యలను పరిష్కరించాలన్నారు. గడ్డం వెంకట్‌రెడ్డి మృతి టాప్రా పోరాటాలకు తీరని లోటు అన్నారు. కార్యక్రమంలో టాప్రా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీతారాములు, జిల్లా అధ్యక్షుడు సోమయ్య, జిల్లా కార్యదర్శి చుండూరు ప్రసాదరావు, అనిల్‌కుమార్, నల్లగొండ జిల్లా టాప్రా అధ్యక్ష, కార్యదర్శులు, శివరామయ్య, టి. వీరబాబు, యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పి. శ్రీనివాస్‌రెడ్డి, పౌరస్ స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కేఏ మంగ, జిల్లా అధ్యక్షుడు ఆర్ ధనమూర్తి, తులసిరామ్, పెన్షనర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య, ముత్తవరపు రామారావు, రామనరసయ్య పాల్గొన్నారు.

సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదని కళాశాల ఎదుట ధర్నా

సూర్యాపేట ఎన్వీ డిగ్రీ కళాశాల ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

బొడ్రాయిబజార్, ఆగస్టు 20 : 2021-24 బ్యాచ్ డిగ్రీ ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్స్ ఇస్తామని చెప్పడంపై జిల్లా కేంద్రంలోని ఎన్వీ డిగ్రీ కళాశాల ఎదుట మంగళవారం విద్యార్థులతో కలిసి ఎస్ఎఫ్ఐ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ మాట్లాడుతూ విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని, అవి ప్రభుత్వం చెల్లించడం లేదన్నారు. ఆ ఫీజులను విద్యార్థులు చెల్లిస్తేనే సర్టిఫికెట్స్ ఇస్తామని కళాశాల యాజమాన్యం 20రోజులుగా విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నది తెలిపారు. ధర్నాకు స్పందించిన యాజమాన్యం ఎలాంటి ఫీజులు తీసుకోకుండా విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇచ్చింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బానోతు వినోద్, కంపసాటి విష్ణు, కోడూరు భాస్కర్, బయ్య మునేశ్, పోతరాజు సంజయ్, మోదాల వినయ్, మట్టిపల్లి పవన్, జగదీశ్, లోకేశ్, ధరావత్ గంగోత్రి, గుండు విజయలక్ష్మి, రమ్య, కుసుమశ్రీ, సునీత పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళావేదిక ప్రారంభం

కళావేదికను ప్రారంభిస్తున్న దాతలు, అధ్యాపకులు

నేరేడుచర్ల, ఆగస్టు 20 : నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పదవీ విరమణ పొందిన అధ్యాపకుడు సాదం ఆదినారాయణ సతీమణి సాదం పుల్లమ్మ జ్ఞాపకార్థం నిర్మించిన కళావేదికను మంగళవారం వారి కుటుంబ సభ్యులు ప్రారంభించారు. ఆదినారాయణ కుమారులు సాదం కోటేశ్వరరావు, సాదం శ్రీనివాస్‌రావు రూ. 5లక్షలు విరాళంగా ఇవ్వగా కళావేదిక నిర్మాణం పూర్తయ్యింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి దాతలు ముందుకు రావడం సంతోషమన్నారు. కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు సాదం ఉష, విజయకుమారి, శైలజ, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వెంకటరమణ, కోదాడ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ లక్ష్మయ్య, కళాశాల సిబ్బంది ఉన్నారు.

ఉపాధి హామీ పనులపై రూ.3.87,255 రికవరీ

ఓపెన్ ఫోరంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఈఓ శిరీష

మోతె, ఆగస్టు 20 : ఉపాధి హామీ పనులకు సంబంధించిన వాటిలో రూ.3,87, 255 టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ పంచాయతీ కార్యదర్శుల వద్ద నుంచి రికవరీ చేసినట్లు ఓపెన్ ఫోరం డిప్యూటీ సీఈఓ శిరీష తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మంగళవారం నిర్వహించిన ఉపాధిహామీ సామాజిక తనిఖీలో భాగంగా ఓపెన్‌ఫోరం నిర్వహించారు. 2023-2024 సంవత్సరానికి సంబంధించిన ఉపాధి హామీ పనులపై తనిఖీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఆంజనేయులు, ఏపీఓ నగేశ్, ఏవీఓ లింగారెడ్డి, ఏవీఎం ఆషారాణి, అంబుడ్స్ మెన్ లచ్చిరామ్‌నాయక్, ఎస్ఆర్పీ, సాంబశివచారి పాల్గొన్నారు.

'కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి'

● ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌రావు

బొడ్రాయిబజార్, ఆగస్టు 20 : రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడుస్తున్నా ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు సవరించకుండా దాటవేస్తున్నదని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాస్‌రావు అన్నారు. సూర్యాపేటలోని ధర్మభిక్షం భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నో పోరాటాల ద్వారా కార్మికులు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను ఎన్డీఏ ప్రభుత్వం రద్దు చేసి కార్మికుల హక్కులను కాలరాసేలా నాలుగు కోడ్‌లు తీసుకొచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆ నాలుగు కోడ్‌లను అమలు చేస్తామనడం కేంద్ర విధానాలకు వత్తాసు పలుకడమేనన్నారు. అనేక సంవత్సరాలుగా పాఠశాలల్లో పని చేస్తున్న వంట కార్మికులకు రూ.3వేల వేతనాన్ని రూ.పదివేలకు పెంచాలని, రెండో ఏఎన్ఎంలలను రెగ్యులర్ చేయాలని, ఆశ, అంగన్‌వాడీల శ్రమదోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. కార్మికులు హక్కుల సాధనకు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్, గౌరవ సలహాదారులు శ్యామల అశోక్, ఉపాధ్యక్షులు ఎస్కే లతీఫ్, ఎం.శ్యాంసుందర్, రాజారాం, టి.సుధాకర్‌రెడ్డి, జీవీ రాజు, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

చోరీ కేసులో వ్యక్తి రిమాండ్

సూర్యాపేట టౌన్, ఆగస్టు 20 : సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఇటీవల పుస్తెలతాడు దొంగిలించిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రాజశేఖర్ తెలిపారు. ఈ నెల 17న తల్లాడ చంద్రకళ తన ఇంటి నుంచి నడుచుకుంటూ డీ మార్ట్‌కు వెళ్తుండగా ద్వారకాయి అపార్ట్‌మెంట్ సమీపంలో వెనుకనుంచి ఒక వ్యక్తి వచ్చి ఆమె మెడలోని బంగారు పుస్తెలతాడు దొంగిలించిన ఘటనలో ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన పాల్వాయి ప్రవీణ్ కుమార్‌గా గుర్తించారు. నిందితుడిని మంగళవారం రాజీవ్‌నగర్‌లో అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు. కేసు ఛేదించిన ఎస్ఐ కుశలవ టీమ్‌ను సీఐ అభినందించారు.

సీనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్

తిరుమలగిరి(నాగారం), ఆగస్టు 20 : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం పరిపాలన విభాగంలో డిప్యూటేషన్‌పై పని చేస్తున్న నాగారం తాసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ షఫీపై పలు ఆరోపణలు రావడంతో కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవర్ సస్పెండ్ చేశారు. ఆయనపై ఉద్యోగులు పలు ఆరోపణలు చేయడంతో విచారణ చేపట్టిన కలెక్టర్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యం పెంచాలి : ఎంఈఓ

హుజూర్‌నగర్, ఆగస్టు 20 : విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని పెంచాలని ఎంఈఓ సైదా నాయక్ అన్నారు. హుజూర్‌నగర్‌లోని ఎన్ఎస్పీ క్యాంపు పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశానికి హాజరై మాట్లాడారు. ఈ నెల 31వరకు మండల స్థాయి, సెప్టెంబర్ 15 వరకు నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మఠంపల్లి ఎంఈఓ ఛత్రునాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, పీఈటీ రవి పాల్గొన్నారు.

పిడుగుపాటుకు రెండు ఆవులు మృతి

నూతనకల్, ఆగస్టు 20 : మండల పరిధిలోని మాచనపల్లి ఆవాసం గుగులోతు తండాలో పిడుగు పాటుకు రెండు ఆవులు మృతి చెందాయి. తండాకు చెందిన గుగులోతు రాములు రోజు మాదిరిగా ఆవులను వ్యవసాయ పొలం వద్ద చెట్టు కింద కట్టేసి వచ్చాడు. సోమవారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంతో చెట్టుపై పిడుగు పడింది. దీంతో అక్కడున్న రెండు ఆవులు మృతి చెందాయి. వాటి విలువ రూ., 1. 20 లక్షలు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని రాములు కోరారు.

హత్య కేసులో నిందితుల అరెస్టు

నేరేడుచర్ల, ఆగస్టు 20 : నేరేడుచర్ల మండలం బక్కయ్యగూడెంలో జరిగిన ఘర్షణలో షేక్ మహ్మద్ జాన్(47) చికిత్స పొందుతూ మృతి చెందగా అందుకు కారణమైన నిందితులను మంగళవారం అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చినట్లు నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ నాయక్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం బక్కయ్యగూడెం గ్రామానికి చెందిన షేక్ నాగులు మీరా, షేక్ మహ్మద్ జాన్, షేక్ ఆశా బీ ముగ్గురు కలిసి పాత కక్షలను దృష్టిలో పెట్టుకొని ఈ నెల 15 సాయంత్రం షేక్ మహ్మద్ జాన్ పై దాడి చేశారు. దాంతో గాయాలైన జాన్‌ను అతని భార్య నన్నీ బీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న జాన్ ఈ నెల 18 రాత్రి మృతి చెందాడు. నన్నీ బీ ఫిర్యాదు మేరకు హుజూర్‌నగర్ సీఐ చరమంద రాజు ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు.
బోయిళ్ల సాయికుమార్‌ను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

అసిస్టెంట్ లైన్‌మన్‌గా పదోన్నతి

తిరుమలగిరి(నాగారం), ఆగస్టు 20 : నాగారం మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లిలో విద్యుత్ జూనియర్ లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న ఆంగోతు శ్రీను అసిస్టెంట్ లైన్‌మన్‌గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా విద్యుత్ ఏఈ మహేంద్రకుమార్, సిబ్బంది, గ్రామస్తులు ఆయనను అభినందించారు.

మొక్కల సంరక్షణతోనే పర్యావరణ పరిరక్షణ

మొక్కలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రమీల

కోదాడ, ఆగస్టు 20 : మొక్కలు నాటడంతోపాటు సంరక్షిస్తేనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల అన్నారు. కోదాడ పట్టణ పరిధిలోని 21వ వార్డు కౌన్సిలర్ కట్టబడిన జ్యోతీశ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలన్నారు. మున్సిపల్ కమిషనర్ రాజేశ్వరి, నాయకులు రామినేని సత్యనారాయణ, చామర్తి బ్రహ్మం, లైటింగ్ సూర్యం, ప్రతాపరెడ్డి, వీరయ్య, తెప్పని శ్రీనివాస్ పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో దృష్టి లోపాలు నివారణ

కోదాడ రూరల్ : పౌష్టికాహారంతో దృష్టి లోపాలను నివారించవచ్చని మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, డిప్యూటీ డీఎంహెచ్ఓ నిరంజన్ అన్నారు